విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 26 జూన్ 2025 | 8 పేజీలు

స్మార్ట్ సిటీ పనులు పూర్తిచేయాలి

- బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌ల 39వ సమావేశంలో స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: స్మార్ట్ సిటీ మంజూరు కాబడిన పనులు, పురోగతిలో ఉన్న పనులను పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల 39వ సమావేశాన్ని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. స్మార్ట్ సిటీ మంజూరు కాబడిన పనులను, పురోగతిలో ఉన్న 14 పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 6 ఎండబ్ల్యూ సోలార్ ప్రాజెక్టు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ ప్రాజెక్టు, త్వరగా

2లో

మామిడి రైతులకు న్యాయం చేయడమే ధ్యేయం

విశాలాంధ్ర - వెదురుకుప్పం: మామిడి రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని గంగాధర నెల్లూరులోని జైన్ మామిడి గుజ్జు పరిశ్రమ, గుడిపాల మండలంలో ఫుడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ గుజ్జు పరిశ్రమ, చిత్తూరు అర్బన్ పరిధిలో శ్రీరామ్ ఫుడ్ గుజ్జు పరిశ్రమను పరిశీలించారు అక్కడ రైతులకు, అధికారులకు, పలు సూచనలు జారీ చేశారు. రైతులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ఆయా గుజ్జు పరిశ్రమల వద్ద రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తోతాపురి రకం మామిడి చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గంగాధర్ నెల్లూరులోని జైన్ పరిశ్రమ వద్ద పత్రిక సమావేశంలో మాట్లాడుతూఈ రోజు స్టేట్ లెవల్ నుంచి రాష్ట్ర ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు గారు రావడం జరిగింది. మామిడికాయలకు సంబంధించిన ప్రతి అంశాన్ని

2లో

రాష్ట్ర ఉద్యానవన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు

- 85 వేల మెట్రిక్ టన్నుల మామిడికాయలను వివిధ ప్రాసెసింగ్ యూనిట్ల పంపాం
- ప్రతి ర్యాంపు వద్ద ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారి, నియమించాం.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

వినతులపై..

దృష్టి సారించండి

- మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పెండింగ్ వినతులపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులతో డిఆర్ఓ నరసింహులుతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న ఆర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి అర్జీని నిర్ణీత గడువు లో పరిష్కరించాలని తెలి పారు. ప్రతి అర్జీ దారుల నుండి నేరుగా ప్రభుత్వం ఫీడ్బ్యాక్ ను సేకరిస్తోందని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గమనించి చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలన్నారు.

2లో

ఎల్‌ఏ సాగరం చెరువు లోతట్టు ప్రాంతంలో..

అక్రమ లేఔట్లు

- బఫర్ జోన్‌లో వెలుస్తున్న లేఔట్లు

విశాలాంధ్ర - నాయుడుపేట: మున్సిపాలిటీ,తుడా నిబంధనలకు తూట్లు పట్టించుకోని అధికారులు పచ్చని పంట పొలాలు రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మారుతున్న వైనం అక్రమ లేఔట్‌లో కానరాని

2

ఏపి పిజిసెట్ - 2025 పరీక్షల ఫలితాలు విడుదల

వార్త 8లో

రోగాలకు పిలుపుగా మీజూరు

- బురదమయంగా వీధులు...
- రాత్రి వేళల్లో దోమల స్వైర విహారం
- గ్రామాల్లో కరువైన పారిశుద్ధ్యం

విశాలాంధ్ర-దొరవారిసత్రం: అసలే తీర ప్రాంతం.. చుట్టూ దట్టమైన ఉప్పునీటి దీవులు. అయితే ఈ గ్రామానికి అధికారులు కూడా అంతంతమాత్రంగానే వస్తుంటారు. దీంతో ఈ గ్రామంలో ఏం జరిగిన పట్టించుకునేవారే కరువయ్యారు. దీంతో పంచాయతీలో పారిశుద్ధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా మురుగు నీరు, చెత్త చెదారాలతోపాటు గ్రామంలోని వీధులు బురదమయంగా ఉండడంతో రోగాలకు నిలయంగా మీజూరు పంచాయతీ మంచం ఎక్కుతోంది. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని పులికాట్ తీర పాంత్రమైన మీజూరు, కారికాడు, వేలుకాడు గ్రామాల్లో అపారిశుద్ధ్యం దర్శనమిస్తోంది. గ్రామాల్లోని ప్రధాన వీధులు చెత్త చెదారాలతో నిండి మురికి నీరు చేరాయి.

2లో

మామిడి రైతులకు న్యాయం చేయడమే ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి) ఆన్లైన్ ద్వారా సంబంధించిన అధికారులుపరిశీలించుచున్నారు. మామిడికాయ కొనుగోలు ధరలపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉన్నదని తెలిపారుఈరోజు జైన్ ఫ్యాక్టరీని చూస్తే యూనిట్ 1కి 600 మెట్రిక్ టన్నులు, యూనిట్ 2కి 600 మెట్రిక్ టన్నులు చూస్తున్నారు. సుమారుగా 200 ట్రాక్టర్స్ ప్రతిరోజు లోపలికి వెళ్లి రావడం జరుగుతుంది. రైతులకు టోకెన్ ఇచ్చి పంపిస్తున్నా%శీ%. సుమారుగా జిల్లాలో చూస్తే 35% నుండి 40 శాతం హార్వెస్ట్ చేయడం జరుగుతోంది. ఈ నెల ఆఖరి కంతా 50 శాతం హార్వెస్ చేయడం జరుగుతోంది. మరియు జూలై మొదటి వారం తర్వాత 60% అయిన తర్వాత కొద్దిగా లోడ్లు తగ్గుతుందని, ఈ సంవత్సరం కొన్ని సమస్యలు తలెత్తడం జరిగింది, ఈ సమస్యలు అన్ని జిల్లాల్లో తలెత్తడం జరిగింది. మన జిల్లానే కాకుండా తమిళనాడు, కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రతిచోట చూస్తే రెండు టన్నులు, మూడు టన్నులు వస్తే ఈసారి ఐదు టన్నులు రావడం వల్ల అది కాకుండా పాత టన్నులు కూడా ముందుకు సాగకపోగా పాత స్టాక్ కూడా అలాగే ఉంది, బంపర్ స్టాక్ వచ్చిందని కృష్ణగిరి, శ్రీనివాసపురం ప్రతి మార్కెట్లో ఈ సమస్యలు ఉన్నవి. కొనడం కోసం మనుషులు తక్కువ ఉన్నారు. అమ్మడం కోసం మనుషులు ఎక్కువమంది ఉన్నారని, డిమాండ్ సప్లై గ్యాప్ వల్ల ఈ సమస్యలు అన్ని ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని, ఆ మొత్తాలను రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు. ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి వినించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నామని, స్టాక్ నిల్వలకు అనుగుణంగా పంటలను తీసుకోచ్చే విషయంలో సమయపాలన పాటించాలన్నారు. వాళ్ళ ఆధార్ అకౌంట్ నెంబర్లు కూడా నమోదు చేస్తున్నామన్నారు. 500 టన్నుల ఫ్యాక్టరీ కెపాసి ఉంటే ఈరోజు చూస్తే 1500 టన్నులు రావడం జరుగుతోంది. ఇక్కడ తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్ఐలు, సిఐలు, స్పెషల్ అధికారులు కూడా విజిట్ చేస్తూ కంట్రోల్ చేస్తున్నారు. టోకెన్ పద్ధతి విధానంను పక్కగా అమలు చేస్తున్నామన్నారు. ఇంకా ఒక పది రోజులు ఇలా ఉండొచ్చు తర్వాత అన్ని సమస్యలను తగ్గిపోతాయని జిల్లా కలెక్టర్ తెలిపారుతోతాపురి రకం మామిడి చిట్టచివరి కాయ అమ్మే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందిప్రభుత్వం అందించే 4 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందని అపోహ వద్దు అని తెలిపారు. మామిడికాయ గుజ్జు పరిశ్రమలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

స్మార్ట్ సిటీ పనులు పూర్తిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం నిధుల కొరత ఉన్నందున వీలైనంత మేరకు మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి కొంత మొత్తము కేటాయించి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ డైరెక్టర్లు అయిన సీఈవో, ఎండి ఎం మౌర్య, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఇంజనీర్ ఇన్ చీఫ్ ప్రభాకర్ రావు, ఇండిపెండెంట్ డైరెక్టర్స్ డాక్టర్ రామచంద్ర రెడ్డి, డా.రమ, శ్రీ ఇంజనీరింగ్ అధికారులు, స్మార్ట్ సిటీ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లు

(మొదటి పేజీ తరువాయి) నిబంధనలు మున్సి పాలిటీ ఆదాయానికి కన్నం పెడుతున్న రియల్టర్లు చోద్యం చూస్తున్న మున్సి పాలిటీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కన్వర్షన్, మున్సిపాలిటీ అప్రూవల్స్ లేకుండానే ప్లాట్ల విక్రయాలు మున్సిపాలిటీకి ఇవ్వాల్సిన పది శాతం భూమి హాంపట్ అధికారులు అక్రమ లేఔట్లను కళ్ళుండి చూడలేదా... కనకవర్షం కురిసిందా చెరువు లోతట్టు ప్రాంతంలో ప్లాట్లు కొనేవారు భారీ వర్షం వస్తే గల్లంతే బఫర్ జోన్‌లో లేవట్లే ఏర్పాటు కు అనుమతులు ఎలా వచ్చాయోనని పట్టణ ప్రజల విస్మయం ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి కొడుతున్నా అధికారులు శీతకన్ను వేయడంలో ఆంతర్యం ఏమిటి.

రోగాలకు పిలుపుగా మిజూరు

(మొదటి పేజీ తరువాయి) దీంతో మురికి నీరు వెళ్లడానికి ఎటూ వీలు లేకపోవడంతో మురికి గుంటలుగానే ఉండిపోయాయి. ఈ మురికి గుంటలలో దోమలు చేరి రాత్రి వేళల్లో సైర్వవిహారం చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. గత వారం రోజులు నుండి పలువురికి విషజ్వరాలు వస్తుండటంతో ప్రవేటు ఆసుపత్రుల్లో మంచాలు ఎక్కిన్నట్లు స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి) గురువారం రాష్ట్ర స్థాయిలో మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభి స్తున్నారని, జిల్లాలో కూడా అన్ని మండల, కేంద్రాల్లో ర్యాలీ లను నిర్వహించాలన్నారు. ఇందుకోసం మున్సిపల్ కమిష నర్లు, మండల కేంద్ర ఎంపీడీవోలు స్థానిక ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వా నించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం 04.30 నుండి 05.30 గంటల వరకు నిర్వహించాలన్నారు. ఈ ర్యాలీలో పదవ,ఇంటర్మీడియట్, కళాశాలల విద్యార్థినీ, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్, డిఆర్డిఏ,ఎక్సైజ్, ఆరోగ్య శాఖల సిబ్బంది, మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎస్సై, సీఐలు, సిడిపివోలు, వెలుగు సీసీలు, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, ఎంఈఓలు పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో హాజరైన వారితో సంబంధిత ప్రతిజ్ఞను కూడా చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, జిల్లాలోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ వినతులపై ప్రత్యేక దృష్టి సారించండి

- డిఆర్ఓ మోహన్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు:పి జి ఆర్ ఎస్ లో వచ్చిన వినతలపై ప్రత్యేక దృష్టి సారించండి డిఆర్ఓ మోహన్ కుమార్ అధికారులను ఆదేశించారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన చాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో పిజిఆర్ఎస్ అమలపై సంబంధిత జిల్లా అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, ఎమ్మార్వోలతో, సర్వేర్లతో పలు సూచనలు జారీ చేశారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అనేక సమస్యలుస్వీకరిం చుచున్నామని సాధ్యమైన వాటిని పరిష్కరించాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో పెండింగ్లో ఉన్న ఆర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని నిర్ణీత గడువు లోపల అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి అర్జీని ఆమూలాగ్రం పరిశీలించి నాణ్యతతో వారి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. సమస్యల పరిష్కారం పై అర్జీ దారుల నుండి నేరుగా ప్రభుత్వం ఫీడ్బ్యాక్ ను సేకరిస్తోందని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు గమనించి చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలన్నారు. అర్జీదారునికి తన సమస్య చెప్పుకోవడానికి అవకాశం కల్పించాలి. ఓపిగ్గా విని అధికారులు అతని సమస్యను అర్థం చేసుకోవాలి. చేయదగ్గ సమస్య అయితే చెయ్యండి. చేయలేనివి సమస్య అయితే తగిన కారణాలు లేదా ఎక్కడ అవుతుంది ఎప్పుడవుతుంది అని పిటీషనర్ కి ఓపికతో వివరించిన యెడల ఆ పిటిషనర్ సంతృప్తి చెందుతాడు. ఎక్కువ సమస్యలు రెవిన్యూ , సర్వే, పోలీస్ డిపార్ట్మెంట్, వివిధ సామాజిక బాధ్యత పెన్షన్లు, హౌసింగ్ పై, వినతులు అధిక శాతం వచ్చుచున్నాయని తెలిపారు, ప్రభుత్వ ప్రత్యేక చొరవతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం అమలు చేయుచున్నదని తెలిపారు. డిపార్ట్మెంట్ కింద స్థాయి పరిష్కరించిన అర్జీలు ను జిల్లా హెచ్ ఓ డి చేసే తప్పులను సరిదిద్దుకోవాలని దీనిపై హెచ్ ఓ డి ఆడిట్ పెట్టడం జరిగింద పి జి ఆర్ ఎస్ ఫోర్టల నందు అప్లోడ్ చేసి అర్జీదారులకు ఎండార్స్మెంట్ ఇవ్వాలి. పి జి ఆర్ ఎస్ పై ఎటువంటి సందేహాలు ఉన్న సమస్యలు ఉన్న పి జి ఆర్ ఎస్ మానిటర్రింగ్ సెలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

నందలూరు, తాళ్లపాక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

- టిటిడి జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర-తిరుపతి: టిటిడి అనుబంధనంగా ఉన్న అన్నమయ్య జిల్లా నందలూరు, తాళ్లపాకలోని ఆలయాలలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం ఆదేశించారు. అధికారులతో కలిసి ఆయన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను నందలూరు, తాళ్లపాకలలో పరిశీలించారు.

అన్నమయ్య జిల్లా నందలూరులో శ్రీ సౌమ్యనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జూలై 05 నుండి 13వ తేదీ వరకు, తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ సిద్ధేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జూలై 06 నుండి 15వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయన్నారు. ఈ సందర్భగా నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు జూలై 04వ తేదీన, తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయాల బ్రహ్మోత్సవాలకు జూలై 05న అంకురార్పణ జరుగనుందన్నారు.

నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జూలై 05న ఉదయం 10.30 నుండి 11.00 గంటల వరకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు వాహనసేవలు జరుగుతాయి.

తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో జూలై 06న ఉదయం 9 నుండి 10 గంటల మధ్య సింహ లగ్నంలో, శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి ఆలయంలో జూలై 06న ఉదయం 6.16 గం.లకు ధ్వజారోహణంతో బ్రహ్మో త్సవాలు ప్రారంభమవుతాయి.

బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు - జేఈవో: నందలూరు, తాళ్లపాక ఆలయాల వార్షిక బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టినట్లు టిటిడి జేఈవో వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహన సేవలలో సమయ పాలన పాటించాలని కోరారు. ఆలయ పరిసరాలలో ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు దర్శనం, తాగునీరు, ప్రసాదాలు పంపిణీలో ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నందలూరు, తాళ్లపాకలలో ఆకట్టుకునేలా విద్యుత్ , పుష్ప అలంకరణలు చేపట్టాలన్నారు. ఈ మూడు ఆలయాల్లో కళ్యాణోత్సవాలకు విచ్చేసే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వాహన సేవలో భక్తులను ఆకట్టుకునేలా కళాబృందాలను ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆదేశించారు. టిటిడి హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి రోజూ హరికథలు, ఆధ్యాత్మిక, భక్తి, సంగీత కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈలు శ్రీ వేంకటేశ్వర్లు, శ్రీ మనోహరం, డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీ శివప్రసాద్, శ్రీమతి ప్రశాంతి, డిఎఫ్వో శ్రీ ఫణికుమార్ నాయుడు, పట్టణీకరణ నిపుణులు శ్రీ రాముడు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారా స్పోర్ట్స్ క్రీడాకారులుగా ఎదగండి...

- తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



విశాలాంధ్ర - తిరుపతి: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏదైనా సాధించగలరని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ క్రీడాకారులకు కల్పిస్తున్న ఉద్యోగాలు, రిజర్వేషన్లు, సౌకర్యాలపై దివ్యాంగులకు అవగాహన కల్పించేందుకు వచ్చే పట్టిన అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాం గులు ఆత్మవిశ్వాసంతో ఉండాలని అప్పుడే ఏదైనా సాధించగలరని తెలియజేశారు. ముఖ్యంగా దివ్యాంగులు క్రీడాకారులుగా ఎదగడం వలన పారాస్పోర్ట్స్ లో పాల్గొని ఉద్యోగాలు పొందవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం కూడా దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగాలు కల్పిస్తుందని తెలియజేశారు. అవగాహన పెంచుకుని దివ్యాంగులు క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. దివ్యాంగులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను అందించడానికి సిద్ధంగా ఉన్నానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అథారిటీ క్రీడాకారులు జీవన్ కుమార్, కృష్ణమూర్తి, సురేష్, రామ స్వామి, మోహన్, శ్రీనివాసులు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

2025 నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

- నవోదయ విద్యాలయాలకు ఎంపికైన 57 మంది విశ్వం విద్యార్థులు

విశాలాంధ్ర -తిరుపతి : జాతీయ స్థాయిలో 2025-2026 విద్యా సంవత్సరానికి 9వ తరగతిలో ప్రవేశనీకై జరిగిన జవహర్ నవోదయ విద్యాలయప్రవేశ పరీక్ష 2వ జాబితా ఫలితాల్లో విశ్వం విద్యార్థులు బీ.సాత్విక మరియు ఎన్.ఝాన్సీ రెడ్డి ఎంపిక అయ్యారు.వీరితో పాటు ఎం.మహిదర్ రెడ్డి,ఎస్.హృతిక్ రాయల్, సలాడీ భువనేష్, ఎం.నిహాంత్ కుమార్, డి.మహిదర్, ఆర్.మనీషా, కే.ముని రూపేష్, ఏ.సంతోష్ పరాశర్,ఎన్.లాస్య చరిత, జే.పూర్ణ సాయి రెడ్డి, రామ్ తేజ,హరిత,లోకేశ్వరి, భావన, కావ్య, విక్రమ్,గోపిక,జీవన్ సాయి రెడ్డి,శరత్ చంద్ర,నవదీప్ యాదవ్, జాహ్నవి, జస్వంత్,మిథున్ మిహాల్,నితీష్ సాయి,సోహిని, అబ్యూదయి,సోహిత్ తదితరులతో పాటు మొత్తం 57 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాద్యక్షులు మరియు విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డా॥యన్. విశ్వనాథ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి,కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లా డుతూ గత 35 సంవత్సరాలుగా జాతియ స్థాయిలొ జరిగే సైనిక్,నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తునట్ల తెలియచేశారు.2026 నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల కొరకు 8688888802/ 9399976999 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు అని తెలిపారు.

ఒలంపియాడ్‌లో ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముంబయి వారు ఇటీవల నిర్వహించిన ఇండియన్ టాలెంట్ రెండవ స్థాయి పోటీ పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర టాపర్సగా ఆర్.చారుహాసిని (గణితం), ఎస్. చేతన్ సాయి (సైన్స్) నిలిచారు. వీరికి రూ.1200, రూ.1000తో పాటు బంగారు పతకాలు బహుమతిగా ఇచ్చారురర. అలాగే ఎ.భవిత, వి. సత్యనారాయణ (9వ తరగతి) టి.లాస్య ప్రియ, కె. కుష్మిత (8వ తరగతి), కె. ధర్మేష్ (6వ తరగతి) గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సెలెన్సీ అవార్డు లభించింది. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంటు జనార్ధనరావు జె.పవార్ సన్మానించడంతో పాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనధికారికంగా స్టిక్కర్లు వేసుకుంటే చర్యలు

- టూ టౌన్ సీఐ నాగార్జున రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్లు వేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ నాగార్జునరెడ్డి హెచ్చరించారు. తిరుపతి ఎస్పీ హర్షవర్ధనరాజు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి పర్యవేక్షణలో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొందరు తమ వాహనాలకు అనదికారికంగా వేసుకున్న ప్రెస్, పోలీ సు స్టిక్కర్లను తొలగించారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ... కొం దరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై ప్రెస్, పోలీస్ అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నా రన్నారు. ప్రెస్, పోలీస్ విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్టపరపరంగా నేరమన్నారు. ఇక నుంచి ఎవరైన ప్రెస్, పోలీసు స్టిక్కర్స్ గుర్తింపు కార్డులు లేకుండా వేసుకుని తిరిగే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు వారు నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ. గోవిందు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు

- సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటయ్య

విశాలాంధ్ర- రేణిగుంట: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటయ్య తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీళ్లు నిల్వ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగు, మలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు , వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విద్యను అభ్యసించాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని,వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవకాశం కలిగి ఉండాలని సూచించారు. వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దన్నారు. తదనంతరం టీ. బీ .సూపర్వైజర్ సుమ శ్రీ.టీ. బీ. వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వారం రోజులపాటు దగ్గుతూ ఉండడం తో పాటు గళ్ళ రంగు మారితే నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గళ్ళ పరీక్ష చేసుకోవాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయితే ఆరు నెలలు పాటు చికిత్స తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు రాఘువేంద్ర, , ప్రిన్సిపల్ హరిబాబు, ఉపాధ్యాయులు మోహన్ బాబు, ఉమాదేవి, చంద్రయ్య, శ్రీనివాసులు ఏఎన్ఎం లక్ష్మి దేవి, పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైన వెనుకబడిన తరగతుల వసతి గృహ విద్యార్థులను బుధవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత విద్యార్థులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అస్వస్థతకు గురికావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహ వార్డెన్ పల్ల వెంకటేశ్వర్లుపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సహాయఅధికారి మునీంధ్రయ్య, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని పీవీరోడ్డులో వెలసిన అంకమ్మ ఆలయం వద్ద సోమవారం అమావాస్యను పురస్కరించుకుని నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్‌రావు, .జయగణేష్, జ్ఞానప్రసూన, సత్యనారాయణరావు, బాలాజీరావు, డాక్టర్ కృపానిధి, లోకేష్‌యాదవ్, అరుణ్, దినకర్, రామారెడ్డి గోపి, మీరాబాయి, వెంకటసుబ్బయ్య, రష్మిత, కుమారి, సుబ్రాయ కామత్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

డాలర్స్ దివాకర్‌రెడ్డిని కలిసిన హరీష్‌రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌రెడ్డిని బుధవారం బీజేపీ పట్టణాధ్యక్షుడు హరీష్‌రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆయను సన్మానంచి శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రంమలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కారణంగానే మామిడి రైతుకు కష్టాలు

-టీడీపీ నేత జయచంద్రనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ కారణంగానే ప్రస్తుతం మామిడి రైతులు ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నేత వాడపల్లి జయచంద్రనాయుడు ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన విధానాలతో ఫ్యాక్టరీలు నష్టపోయాయన్నారు. కొన్నిచోట్ల నిర్వహణ భారంతో ఫ్యాక్టరీలు మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ఈ ఏడాది రైతులకు న్యాయమైన ధర ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకునే ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కిలో తోతాపూరి మామిడికి రూ.12 గిట్టుబాటు ధర కల్పిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రకటన చేశారన్నారు. అందులో రూ.8లు జ్యూస్ ఫ్యాక్టరీలు చెల్లించే విధంగా... రూ.4లు ప్రభుత్వం చెల్లించే విధంగా నిర్ణయించారన్నారు. ప్రభుత్వం రూ.4లు భరించేందుకు ముందుకు వచ్చినా... జ్యూస్ ఫ్యాక్టరీలు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన రూ.8లు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో తీవ్రంగా నష్టపోయామని ఫ్యాక్టరీ యాజమాన్యం అంటోందన్నారు. ప్రభుత్వం మాత్రం రైతులను ఆదుకునేందుకు ఫ్యాక్టరీ యజమాలను ఒప్పించే ప్రయత్నం చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఇతర రాష్ట్రాల నుంచి మామిడి ఏపీ ఫ్యాక్టరీలకు తరలించేందుకు నిషేధం విధించారన్నారు. ఇంకా మామిడి సీజన్ ఉండడంతో రైతులకు ఊరట కల్పించే ప్రయత్నం ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఫ్యాక్టరీలలో ప్రభుత్వ సిబ్బందితో కమిటీలు కూడా వేశారన్నారు. మామిడి లోడ్లకు టోకెన్లు విధానం అమలు చేస్తున్నారన్నారు. మామిడి రైతులు ఇది గమనించాలని జయచంద్రనాయుడు కోరారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించండి

గూడూరు రెండో పట్టణ సీఐ శ్రీనివాస్

విశాలాంధ్ర-గూడూరు: ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా గూడూరు అశోక్ నగర్ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి వద్ద వన్ వే రూట్ అమలు చేస్తున్నామని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని గూడూరు టూ టౌన్ సిఐ శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోక్ నగర్ వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిరంతరం ట్రాఫిక్ సమస్య వస్తుందని దీని కొరకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వన్ టౌన్ నుండి యధావిధిగా పాత అండర్ బ్రిడ్జి నుండి టూ టౌన్‌కు రాకపోకలు సాగించవచ్చని తెలిపారు. అదేవిధంగా చెన్నూరు, గాంధీనగర్ నుండి వచ్చే వాహనాలు మినీ బైపాస్ రెండో అండర్ బ్రిడ్జి ద్వారా ఒకటవ పట్టణంలోకి వస్తాయని తెలిపారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

ట్రిబుల్ ఐటీకి ముగ్గురు బాలుర గురుకుల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన ముగ్గురు విద్యార్థులకు కడప ట్రిబుల్ ఐటికి ఎంపికైనట్టు స్థానిక గురుకుల పాఠశాల ప్రధాన ఆచార్యులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఎంపికైన వారిలో నారాయణవనం మండలం తుంబురు గ్రామానికి చెందిన విద్యార్థి ఉదయ్ కుమార్, వరదయ్యపాలెం చెందిన జస్వంత్, శ్రీకాళహస్తి చెందిన విద్యార్థి బెస్వర్ బాబు ఉన్నారు. వీరికి పదవ తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగా కడప ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. ట్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను ప్రధాన ఆచార్యులు సత్యనారా యణ, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

విశాలాంధ్ర-గూడూరు: జీవో నెంబర్ 4 ద్వారా పారా క్రీడాకారులకు ఎటువంటి పరీక్ష లేకుండా త్రీ పర్సెంట్ రిజర్వేషన్ తో, గ్రూప్- 1, గ్రూప్-2 పరీక్షలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్న చైతన్య యాత్ర గూడూరుకు చేరుకుంది. గూడూరు పట్టణ సమీపంలోని పోటు పాలెం జాతీయ రహదారి వద్ద పారా స్పోర్ట్స్ చైతన్య యాత్రకు గూడూరు పట్టణానికి చెందిన పారా క్రీడాకారుడు పురుషోత్తం వారి బృందం స్వాగతం పలికారు. పారా క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు పురుషోత్తం మాట్లాడుతూ పారాక్రీడాకారులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు నగదు ప్రోత్సా హకాలు అందిస్తుందని అన్నారు. జీవో నెంబర్ 4 ద్వారా ఎటువంటి పరీక్షలు లేకుండా పారా క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పాటు చేసిందని, పారా క్రీడాకారులు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని పేర్కొన్నారు. పారా క్రీడాకారుల సంక్షేమ కోసం కృషి చేసిన కానుగుంట్ల కోటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రామస్వామి, శ్రీనివాస్ గౌడ్, మల్లాద్రి నాయుడు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహిళ సర్పంచ్‌ల శిక్షణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు స్థానిక స్వపరిపాలనలో మహిళాసాధికారిత-గ్రామీణాభివృద్ధి దిశగా మార్పుపై మహిళా సర్పంచ్ లకు శిక్షణా కార్యక్రమం ముగిసింది. ఈ శిక్షణా కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్ ఎన్.ఐ.ఆర్.డి ప్రసాద్, గూడూరు డిఎల్‌డివో వాణి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామాల అభివృద్ధికి మహిళ సర్పంచ్ లు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిడిఓ మధుసూదనరావు, డిప్యూటీ ఎంపీడీవో మోహన్, ఏం.ఓ.టి ఎంపిడిఓ బ్రహ్మయ్య, గూడూరు, మనుబోలు, బాలయపల్లి, దక్కిలి, కోట, సైదాపురం, చిల్లకూరు, వెంకటగిరి మండలాల మహిళా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బంజారా కాలనీ ఇళ్లను రెగ్యులరైజ్ చేయండి: బాలాజీ నాయక్

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం వెంకటపురం పంచాయతీ పరిధి లోని బంజారా కాలనీలో నివసిస్తున్న ఇళ్లను రెగ్యుల రైజ్ చేసి మాకు బ్రతుకు నివ్వాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధ వారం బంజారా కాలనీ వాసులు, బంజారా కాలనీ సంఘం అధ్యక్షుడు ఇస్లావత్ బాలాజీ నాయక్ నాయకత్వంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ రేణిగుంట మండలం వెంకటాపురం పంచాయతీలో సర్వే నంబర్ 341/1, 2 మరియు 3లో దాదాపు 150 కుటుంబాలు ఇల్లు నిర్మించుకొని ఉన్నామన్నారు. ప్రభుత్వ గ్రామపంచాయతీ వారు నుంచి మంజూరు చేసిన కరెంటును వినియోగించు కుంటూ కరెంట్ బిల్లు, ఇంటి పన్ను చెల్లించుకుంటూ కూలి నాలిచేసుకుంటూ బ్రతుకు జీవనం సాగిస్తున్నామని తెలిపారు. కావున మాపై దయవుంచి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 30 మరియు 225 రెగ్యులరేషన్ చేయవలసిగా కలెక్టర్ కు తెలిపామన్నారు. మా ఇళ్లను, మమ్ములను ఆదుకోవాలని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో బి.నారాయణస్వామి నాయక్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి దిశగా డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలి

గ్రామ సంఘాల లీడర్ల సమావేశంలో ఎంపీడీవో త్రివిక్రమరావు

విశాలాంధ్ర-సత్యవేడు: స్వయం ఉపాధి దిశగా స్వయం సహాయక సంఘాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందని సత్యవేడు ఎంపీడీవో త్రివిక్రమరావు కోరారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి సంస్థ (వెలుగు) ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ అధ్యక్షతన గ్రామ సంఘాల లీడర్ల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో త్రివిక్రమారావు మాట్లాడుతూ భారతదేశ ప్రధాన మంత్రిగా పీవీ నరసింహారావు హయాంలో స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగానే 1993 లోని డ్వాక్రా సంఘాలు ఏర్పాటు అయినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం సత్యవేడులో 1234 స్వయం సహాయక సంఘాలు నడుస్తుండన్నారు. అయితే బ్యాంకులు, గ్రామసంఘాలు, శ్రీనిధి వంటి వాటిలో తీసుకుంటున్న రుణాలను డ్వాక్రా మహిళలు స్వయం సహాయక ఉపాధిలో పెట్టుబడి పెట్టలన్నారు. తద్వారా ఆర్థికంగా సంఘాలు బలపడడానికి అవకాశం ఉందన్నారు. కాని అధిక సంఘాలు ఉపాధి దిశగా వెళ్లడం లేదన్నారు. స్వయం ఉపాధిలో పెట్టుబ డులు పెట్టడం వల్ల మహిళలు వారి కాళ్లపై వారు ఆర్థికంగా నిలబడే అవకాశాలు ఉంటుందన్నారు.శ్రీనిధి ఇంచార్జ్ మేనేజర్ ఆదిల్ భాష మాట్లాడుతూ మహిళా సంఘాలు శ్రీనిధి ద్వారా తీసుకుంటున్నా రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. సక్రమంగా చెల్లించని పక్షంలో వడ్డీ శాతం అధికంగా చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో వెలుగు కోఆర్డినేటర్లు శివకుమార్, పయని, పురుషోత్తం, పుల్లయ్య, మధుసూదన్, మండల మహిళా సమైక్య కోశాధికారి మంజుల, అకౌంటెంట్ కాంచన, పలువురు గ్రామ సంఘాల లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరుని ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని త్యాగరాజ వీధి లో ఉన్న శ్రీ మీనాక్షి దేవి సమేత సోమేశ్వరాలయంలో శివపార్వ తులకు విశేషాలంకరణ అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తు లు స్వామి అమ్మవారిని దర్శించి అన్నప్రసాదాలు స్వీకరించారు.

విద్యార్థులకు ఐక్యత క్రమశిక్షణ ముఖ్యం

విశాలాంధ్ర-చంద్రగిరి: విద్యార్థులు కు ఐక్యత క్రమశిక్షణ ముఖ్యమని వక్తల తెలిపారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో 29వ ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్ సి సి 10 రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరం 16/06/2025 నుండి 25/06/2025 వ తేదీ వరకు తిరుపతి విశ్వవిద్యాలయము పాత డైరీ ఫారమ్ మైదానములో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరములో 550 మంది శిక్షార్థులు పాల్గొన్నారు. శిక్షణ శిబిరములో శిక్షార్థులకు వ్యాయామ ప్రదర్శన, పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం, సైనిక శిక్షణ, ఆరోగ్య శిక్షణ, ఆరోగ్య శిబిరం, మానసిక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఫైరింగ్ డ్రిల్ వేషధారణ, పతాకోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించబడినది. చివరి రోజున శిబిరము యొక్క ముగింపు కార్యక్రమము 24 తారీఖున అత్యంత ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా ధహియ, గ్రూప్ కమాండర్, పాల్గొన్నారు. అదేవిధంగా గ్రూప్ కెప్టెన్ సిఓ శ్రీనివాసులు, సందీప్, అనూప్ మీనన్ యంబియు విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఢీన్ పాల్గొన్నారు. గ్రూప్ కమాండర్ ధహియ మోహన్ బాబు కి మరియు ఇతరులకీ ప్రత్యేకంగా శిక్షణా శిబిరమును విజయవంతంగా నిర్వహించినందులకు అభినందనలు తెలియజేశారు. తద్వారా విద్యార్థులకు దేశభక్తి భావనలు పెంపొందించబడినవి.

త్వరలో రైతులకు సబ్సిడిపై పచ్చిరొట్ట, పిఎండిఎస్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమము వెడిచెర్ల, మంగళపూరు గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయాధికారి రమేష్ మాట్లాడుతూ పచ్చి రొట్ట, పి.ఎం.డి.ఎస్ కిట్లును సబ్సిడీ పై త్వరలో రైతులకు అందజేయడం జరుగుతుందని, ఇవి భూసారం పెంపుదలకు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతాయన్నారు. ప్రతి రైతు కూడా వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉద్యాన అధికారిణి యన్. సునీత మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్ లను రాయితీ పై ఇవ్వడం జరుగుతుందని అలాగే కొత్తగా నిమ్మ, మామిడి, బొప్పాయి పంటలు వేసుకునే రైతులకు మొక్కల ఖర్చు, వాటి నిర్వహణకు ఉద్యాన శాఖ సహకారం అందిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం పెంచి సమస్యలు పరిష్కరించాలి

పుత్తూరు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర-పుత్తూరు: మునిసిపాలిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పుత్తూరు మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరసన బుధవారం నాటికి రెండో రోజుకు చేరింది. వారికి మద్దతుగా సమాచార హక్కుల వేదిక కార్యదర్శి కే మురగారెడ్డి ఆయన మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ విభాగం అవుట్సోర్సింగ్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి వారికి కనీస వేతనం నెలకు జీతం 29,200 రూపాయలు, నాన్ టెక్నికల్ రూ. 24,500 అమలు అయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. అన్ని నగరపాలక సంస్థలలో, పురపాలక సంఘాలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కార్మికులకు, చెత్త తరలించే డ్రైవర్లకు గత ప్రభుత్వం 6 వేల రూపాయలు జీతం పెంచిందో అదేవిధంగా 6000 రూపాయలు ఇప్పుడు జీతం మీద పెంచి ఇంజనీరింగ్ ఉద్యోగులకు కూడా చెల్లించా చెల్లించాలని కోరారు. మున్సిపల్ రంగంలోని అవుట్సోర్సింగ్ కార్మికులందరికీ టైం స్కేల్ వర్తించే విధంగా జీవోను అమలు విడుదల డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గణేష్ కుమార్, సంయుక్త కార్యదర్శి మణికంఠ, ఉపాధ్యక్షులు సురేష్, చంద్రశేఖర్, చలపతి భారతి, కోమలి, సుభాషిణి, ముని కృష్ణ, ఎం.మని కంఠన్, ఈశ్వర్ కిరణ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-చౌడేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి ప్రత్యేక ఆధార్ క్యాంపుల ద్వారా మారుమూల గిరిజన ప్రజలకు అందుబాటులో ఆధార్ సర్వీసులు మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారిణి లీలా మాధవి ఆదేశాల మేరకు చౌడేపల్లి మండలం, దుర్గ సముద్రం గ్రామ సచివాలయం నందు నిర్వహించిన ఆధార్ క్యాంపు ద్వారా దామరాకుల కుంట, పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న టువంటి గిరిజన ప్రజలకు కొత్త ఆధార్ కార్డులు నమోదు మరియు పాత ఆధార్ నవీకరణ ఉచితంగా చేసి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దుర్గసముద్ర గ్రామ సర్పంచ్ సరస్వతమ్మ, గ్రామపంచాయతీ కార్యదర్శి,డిజిటల్ అసిస్టెంట్ మరియు మహిళా పోలీస్ పాల్గొనడం జరిగింది.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-గూడూరు: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించుకుంటే చర్యలు తప్పవని ఒకటవ, రెండవ పట్టణ సిఐలు శేఖర్ బాబు, శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం ఒకటో పట్టణ సర్కిల్ కార్యాలయంలో పట్టణ, రూరల్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న సందర్భం లో జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, గూడూరు డి ఎస్పీ గీతా కుమారి సూచనలు మేరకు ట్రాఫిక్ ను ఒకటో పట్టణం నుండి రెండో పట్టణానికి వెళ్లే ఆటోలను ఒకటవ రైల్వే వంతెన నుండి రెండవ పట్టణానికి వెళ్లాలని, రెండవ పట్టణం నుండి వచ్చే ఆటోలు రెండవ రైల్వే వంతెన ద్వారా పట్టణంలోకి ప్రవేశించాలని అదేవిధంగా సాధుపేట నుండి వచ్చే ఆటోలు వాటర్ ట్యాంక్ మీదుగా పట్టణంలోకి రావచ్చని ఆటో డ్రైవర్లకు సూచించారు. రైల్వే స్టేషన్ నుండి సంఘం థియేటర్ వరకు రోడ్డు కిరువైపులా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఆటోలను నిలుపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-తడ: 10వ తరగతిలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం మరియు ప్రశంసా పత్రాలను ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సూళ్లూరుపేట వారిచే గత నాలుగు సంవత్సరాలుగా అందజేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా ఈ విద్యాసంవత్సరం కూడా (2024-25) తడ మండలం లోని తడ బాలికోన్నత పాఠశాలలో 12 మంది, తడ ఉన్నత పాఠశాలలో ఇద్దరు, వాటంబేడు ఉన్నత పాఠశాలలో ఒకరు, చినమాంబట్టు ఉన్నత పాఠశాలలో ముగ్గురు, ఏపి మోడల్ పాఠశాలలో నలుగురు మొత్తం 22 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినందుకు వారికి నగదు ప్రోత్సాహం ప్రశంసా పత్రాలను మండలంలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థికి 5,116 ద్వితీయ స్థానం పొందిన విద్యార్థికి 4,116 పాఠశాలలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు 3,116 మిగిలిన విద్యార్థులకు 1,116 మరియు ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో తడ బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్, తడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు హరిత, ఉపాధ్యాయులు మరియు ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు మన్నె ముత్తు శ్రీనివాసులు, ఎంఎం చంద్రబాబు, ఎంఎం రత్నబాబు, గుత్తి త్యాగరాయం తదితరులు పాల్గొన్నారు.

సంవిధాన్ హత్య దివస్ అంశంపై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక ఎస్కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ ఆధ్వర్యంలో సంవిధాన్ హత్య దివస్అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్తమమైన పరిపాలన విధానానికి మన రాజ్యాంగం పెద్దపీట వేసిందని అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 ప్రకారం 1975లో విధించిన జాతీయ అత్యవస పరిస్థితి ప్రజల హక్కులను హరించి వేసిందని కొంతమంది మేధావులను సహితము అసంతృప్తికి గురి చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు కే.రవిరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్ మాట్లాడుతూ 1975 జూన్ 25 జాతీయ అత్యవసర పరిస్థితి ఏర్పడడానికి గల కారణాలు మరియు దాని వలన కలిగిన పరిణామాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.నారాయణరాజు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.పీర్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ శర్మ, కిరణ్మయి, డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ శైలజ, భీమవరపు లక్ష్మి, కృపా కరుణ వాణి, హిమబిందు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మండల తహసిల్దార్‌గా హనుమంతు

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల తహసీల్దార్‌గా హనుమంతు నాయక్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో చౌడేపల్లి తహసిల్దార్ పనిచేసి బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవంతో మండలంలో రెవెన్యూ సమస్యలను గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. పాఠశాలలకు కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ మొదలగు ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందించాలని, సమయం ఉందని నిర్లక్ష్యం వహించవద్దని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు అధికారులు మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు సహకరించాలని సమస్య ఉంటే నేరుగా తెలియజేయవచ్చని కోరారు.గతంలో ఇక్కడ పనిచేసిన అనిల్ కుమార్ రెడ్డి డిప్యూటీ తహసీల్దారుగా పలమనేరుకు బదిలీఅయ్యారు.ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ హనుమంతు నాయక్ ను అలాగే బదిలీ అయిన అనిల్ కుమార్ రెడ్డిని గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది దుశ్శాలతో పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ యుగేష్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్,గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ఆచారి, వీఆర్వోలు క్రిష్ణంరాజు,సుజాత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈవినింగ్ స్టడీ సెంటర్ ప్రారంభం.. విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-రేణిగుంట: పద్మ మహిళా మండలి ఆధ్వర్యంలోరేణిగుంటలోని ఆర్.సి.యం పాఠశాలలో బుధవారం సాయంత్రం పేద విద్యార్థుల సౌకర్యార్థం ఈవినింగ్ స్టడీ సెంటర్ ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేణిగుంట సర్పంచ్ నగేషం చేతుల మీదుగా నోట్ బుక్స్, ప్యాడు, పెన్సిల్స్ లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మ మహిళా మండలి ప్రాజెక్ట్ ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ ప్రైవేట్ ట్యూషన్ కు వెళ్లలేని పేద విద్యార్థులకు మా వంతు సహాయంగా స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం స్టడీ సెంటర్లో ఇద్దరు టీచర్లు ఉచితంగా విద్యను బోధిస్తారని తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం తమ వంతు సహాయం చేసేందుకు ఎప్పుడు ముందుంటామని అన్నారు. సర్పంచ్ నగేషం మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఈవినింగ్ స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థి దశలోనే పిల్లలు క్రమశిక్షణతోకూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమశ్రీ లక్ష్మి, శ్రీను, ఉపాధ్యాయులు శౌరి, చిన్నయ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

తూగుండ్రం పంచాయతీ సెక్రటరీగా శిరీష

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం గ్రామ పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన శిరీష ఈమె యాదమూరి మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న మురళి బదిలీపై పెనుమూరు మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా బుధవారం సర్పంచితో కలిసి పలువురు నేతలు శిరీషకు స్వాగతం పలికారు అలాగే సాల్వతో సన్మానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీబాబు, మాజీ సర్పంచ్ నియాజ్ అలీ, జిల్లా క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శాంత్ కుమార్, జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజాక్షుల రెడ్డి, బూత్ కన్వీనర్ శంకర్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ కర్ణ పాల్గొన్నారు.

బస్ షెల్టర్‌కు మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం పంచాయితీ తూర్పు వీధిలో గతంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు షెల్టర్ పూర్తిగా మరమ్మతకు గురైంది. ఈ బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేటి వరకు మరమ్మతులకు నోచుకోలేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.పుత్తూరు ఆర్టిసి అధికారులు ఈ బస్సు షెల్టర్ గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బస్సు షెల్టర్ పంచాయతీ స్థలంలో నిర్మించారు. బస్సు షెల్టర్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలంలో బస్ షెల్టర్లు లేచి ఉండే ప్రయాణికులు సౌకర్యం కోసం మరుగుదొడ్లు నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది. ఈ బస్సు షెల్టర్ ను పుత్తూరు డిపో మేనేజర్ పరిశీలించి ప్రయాణికులకు మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

27 నుంచి టీడీపీ మండలాధ్యక్షుల ఎన్నిక

విశాలాంధ్ర-నాయుడుపేట: నాయుడుపేట టౌన్, జూన్ 24 టీడీపీ మండలాధ్యక్షుల ఎన్నికలు ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం తెలిపారు. 27వ తేదీ ఉదయం 10 గంటలకు ఓజిలి, మధ్యాహ్నం 3 గంటలకు పెళ్లకూరు మండల ఎన్నికలను నాయుడుపేట బైపాస్రోడ్డు సమీపంలో ఉన్న శ్రీనివాస కల్యాణ మండపంలో నిర్వహిస్తామన్నారు. అలాగే 28వ తేదీ ఉదయం 10 గంటలకు సూళ్లూరుపేట మండల ఎన్నిక పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు తడలోని వీపీఆర్ కార్యాలయంలో ఆ మండల ఎన్నికల ఉంటుందన్నారు. 29వ తేదీ ఉదయం దొరవారిసత్రం, మధ్యాహ్నం 3 గంటలకు సూళ్లూరుపేట పట్టణాధ్యక్షుడి ఎన్నిక పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తారన్నారు. 30న నాయుడుపేట పట్టణ, అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు మండలాధ్యక్ష ఎన్నిక బైపాస్రోడ్డు సమీపంలోని శ్రీనివాస కల్యాణ మండపంలో జరుగుతుంది.

ఆటోను ఢీకొన్న కారు..

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల ప్రధాన కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుటి రోడ్డుపై మంగళవారం ఆటోను ఓ కారు ఢీకొన్న ఘటన కలకలం రేపింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణహానీ జరగలేదు. ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు లేకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు ప్రధాన కారణమని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుకు ఇరువైపులా వ్యాపార స్థావరాలు, ఇతర నిర్మాణాలు ఆక్రమించుకోవడం వల్ల ప్రధాన రహదారి మరింత ఇరుకుగా మారి ప్రమాదాలకు దారితీస్తోంది. దీంతో, గడచిన కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తక్కువగా ఉండడం వల్ల పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హైవే అధికారులు తక్షణమే స్పందించి, సర్వీస్ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, స్థానిక ప్రజలు మరియు ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని శీఘ్రంగా సమస్యకు పరిష్కారం కల్పించాలని వారు కోరుతున్నారు.

ఎమర్జెన్సీ పై అవగాహన

విశాలాంధ్ర-పుత్తూరు: ఆధునిక భారతదేశ చరిత్రలో 1975లో విధింపబడిన అత్యవసర పరిస్థితి ఒక చీకటి అధ్యాయము అని డాక్టర్ బి చంద్రమౌళి అన్నారు. బుధవారం సంవిధాన్ హత్య దివస్ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో ఎన్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సభలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ 1975లో ఎమర్జెన్సీ విధించినప్పుడు అప్పటి ప్రజల పౌర హక్కులు రద్దయాయని, పత్రికల పైన సెన్సార్షిప్ ను విధించారని, బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారని, దేశవ్యాప్తంగా సుమారు ఒక లక్ష యాభై వేల మంది విపక్ష నాయకులను మరియు ప్రజలను జైల్లో పెట్టారని అన్నారు. అప్పటి కాలం మన దేశపు ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు అని, అప్పుడు జరిగిన దారుణ కృత్యాలను ప్రిన్సిపాల్ వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత యువతరంపై ఉందని ఇతర వక్తలు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి.వీరయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కె.శ్రీనివాసులు, బాబురావు, డాక్టర్ పి. సుజన, సావిత్రి, డాక్టర్ ఏ.దేవకి, డాక్టర్ జె.కోటేశ్వరరావు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి కార్మిక హక్కులు నిలబెట్టుకుందాం

జూలై 9న సమ్మెను జయప్రదం చేద్దాం

అఖిలపక్ష సమావేశంలో కార్మిక సంఘాల వివిధ పార్టీల నేతల పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా చేపడుతున్న సార్వత్రిక సమ్మె తో కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మెడల వంచి కార్మిక హక్కులను కాపాడుకుందామని ఇందులో అన్ని కార్మిక సంఘాలు భాగస్వాములై కదంతొక్కాలని అఖిలపక్ష సమావేశంలో కార్మిక సంఘాలు వివిధ పార్టీల నేతలు పిలుపునిచ్చారు. బుధవారం తిరుపతి నారాయణపురం లోని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుపతి నగర కార్యదర్శి పి వెంకటరత్నం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంగటి గోపాల్ రెడ్డి, ఏపీ రైతు కూలీ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆర్ వెంకయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి బాలసుబ్రమణ్యం, సిపిఎం నగర కార్యదర్శి వేణు, సిపిఐ జిల్లా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్.డి.రవి, ఆఫ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నగేష్, ఐఎఫ్టియు తిరుపతి జిల్లా అధ్యక్షురాలు జి భారతి, పి ఓ డబ్ల్యు తిరుపతి జిల్లా కన్వీనర్ ఎం అరుణ, ఐఎఫ్టియు తిరుపతి నగర కన్వీనర్ పి లోకేష్, ఏపీ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి కుడుం విజయ్ కుమార్ తదితరులు మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. దేశంలో పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, రైతుల సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కేవలం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులు సంఘాలను పెట్టుకునే అవకాశం కూడా లేకుండా చేయడం దుర్మార్గమన్నారు. శ్రమదోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు ప్రశ్నించే హక్కును, సంఘటితమయ్యే హక్కులను కాలరాచేలా వ్యవహరించడం కేంద్రం తీవ్రతరం చేసిందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన శ్రమ దోపిడీ చర్యలకు మద్దతుగా ఆంధ్ర రాష్ట్రంలో మహిళలు 8 గంటల పని విధానం రద్దు చేస్తూ 10 గంటల పని విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలపడం కార్మిక వ్యతిరేక చర్యలని మండిపడ్డారు. దేశంలో మహిళలు అధిక శ్రమ దోపిడీకి గురవుతున్నారని దీనిని మరింత తీవ్రతరం చేసేలా దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం పచ్చ జెండా ఊపడాన్ని వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూరులో వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం కోసం ఈ నెల 27వ తేదీన ఏఐటియుసి కార్యాలయంలో మరోసారి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, ఆ తరువాత సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాల సదస్సు, జూలై 6న తిరుపతిలో కార్మిక సంఘాల స్కూటర్ ర్యాలీ నిర్వహించాలని ఈ సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పిడిఎస్యు నాయకులు లోకేష్, ఐఎఫ్టియు నాయకులు బి.కృష్ణమూర్తి, జాకీర్, అంగన్వాడి నాయకురాళ్లు సుజాత, గంగాదేవి, ఆటో యూనియన్ నాయకులు ఎం వెంకటేష్, శివ, సురేష్, నాయకులు రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో పర్యటించిన చెప్కో అడ్వైజరీ కమిటీ బృందం

మురుగునీటి శుద్ధి విధానాన్ని ప్రశంసించిన బృంద సభ్యులు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి నగరంలో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు ఢిల్లీ నుండి తిరుపతికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రజారోగ్య, పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ (చెప్కో) అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అమృత్ లో భాగంగా యుజిడి నెట్వర్క్ ప్రధాన పైప్ లైన్ మెయిన్ లైన్ సమస్యలను పరిష్కరించేందుకు ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ అండ్ అమృత్ లోని చెప్కో విభాగం అడ్వైజరీ కమిటీ సభ్యులైన చౌరాసియా, అమిత్ లు తిరుపతికి చేరుకున్నారు. బుధవారం ఉదయం భూగర్భ డ్రైనేజీ యుజిడి నెట్వర్క్ ప్రధాన సమస్యగా ఉన్న రేణిగుంట రోడ్డులో భూమిలోకి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధాన పైప్ లైన్ చాలా కాలం క్రితం ఏర్పాటు చేశారని, ప్రధానంగా ఉన్న సమస్యలను, తదితర విషయాలను కమిషనర్ అడ్వైజరీ కమిటీ బృందానికి వివరించారు. అనంతరం సభ్యులు నెట్వర్క్ ప్రాబ్లం ఉన్న అన్ని ప్రాంతాల్లో పరిశీలించి సమస్య పరిష్కారం కొరకు చేయాల్సిన ఏర్పాట్లపై నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. అలాగే తూకివాకం వద్ద నున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. నగరం నుండి మురుగునీరు వస్తున్న విధానం, శుద్ధి చేయడం, పరీక్షలు చేసిన అనంతరం నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మురుగునీటి శుద్ధి విధానాన్నిఇంజినీరింగ్ అధికారులు వివరించారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని రెండు విధాలుగా వినియోగిస్తామని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని కొంత భాగం ల్యాంకో ఫ్యాక్టరీ కి, కొంత నీటిని చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రైతులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. మురుగునీటి శుద్ధి విధానం బాగుందని ఈ మొత్తం విధానాన్ని డాక్యుమెంట్ రూపంలో రూపొందించాలని అధికారులకు సూచించారు. అడ్వైజరీ కమిటీ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, ఏ.ఈ. శిల్ప, మస్తాన్, తదితరులు ఉన్నారు.

తిరుపతి జిల్లా పరిశ్రమల శాఖ జిఎం చంద్రశేఖర్‌కు సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: జిల్లా జిల్లా పరిశ్రమల శాఖ జిఎంగా నూతనంగా నియమించబడిన జి.చంద్రశేఖర్‌ను తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి. చౌదరి, సభ్యులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా జిల్లాలోని పరిశ్రమల అభివృద్ధికి తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారు సహాయ సహకారాలను అందిస్తామని తెలియజేసారు. అనంతరం తిరుపతి జిల్లా పరిశ్రమల శాఖ జిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయము మేరకు ప్రతి కుటుంబము నుండి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు ముఖ్యముగా ఎంఎస్ఎంఇల అభివృద్ధికి కావలసినటువంటి సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె. రఘురామి రెడ్డి, పి. మధుసూదన్ రావు, హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి అరెస్టుకు వ్యతిరేకంగా వైకాపా నిరసన

నల్ల జెండాలతో నిరసన తెలిపిన పార్టీ నేతలు

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని లిక్కర్ కేసులో అరెస్టు చేసినందుకు నిరసనగా బుధవారం పాకాల మండలంలో వైకాపా నాయకులు పట్టణంలో నిరసన చేపట్టారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ జెండాలతో పాటు నల్ల జెండాలను చేత బట్టి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొంత దూరం ర్యాలీనిర్వహించారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబంపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతోందని విమర్శించారు. చెవిరెడ్డి కుటుంబంకు తాము తోడుగా నిలబడతామని, తప్పులు చేస్తున్న పోలీసులు సైతం ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. చెవిరెడ్డికి, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డికి సంబంధం లేని కేసుల్లో అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిల్లకూరు హత్య కేసులో ముద్దాయి అరెస్టు

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు వడ్డిపాలెంకు చెందిన అచ్చిప్రవీణ్ హత్య కేసులో ముద్దాయి బండి సుబ్రమణ్యం ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సిఐ కిషోర్ బాబు చిల్లకూరు పోలీసు స్టేషన్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో బండి సుబ్రమణ్యం అచ్చిప్రవీణ్ ను హత్య చేయడం జరిగింది అని తెలిపారు. కేసును అన్ని కోణాలలో విచారణ చేస్తున్నట్టు తెలిపారు. ఎస్ ఐ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్పి స్కీం ద్వారా పాడి రైతులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి :బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని నసీరా ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం నుండి ఎస్సీ ఎస్పి స్కీం ద్వారా పాడి పశువులు ఉన్నటువంటి రైతులందరినీ ఆహ్వానించి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రోగ్రాంను నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అనిమల్ న్యూట్రిషన్ ఫిజియాలజీ బెంగళూరు వారిచే ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నందు సైంటిఫిక్ గా ఫారం పశువులకు ఏ విధంగా ఫీడింగ్ ప్రాక్టీస్ ఇవ్వాలో నేర్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాడి పరిశ్రమ ఏ విధంగా అభివృద్ధి చేయాలి ఏ విధమైనటువంటి దానను, పశుగ్రాసాన్ని పశువులకు గొర్రెలకు మేకలకు ఇవ్వాలి అనే విషయాల పైన కులంకషంగా సంబంధిత అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఏ విధమైన పంటలను పండించాలి,ఆ పంటలకు ఏ విధంగా ఎరువలను తయారు చేసుకోవాలి ఆ ఎరువులను ఎలా వాడాలి,పంటల ద్వారా వచ్చే ఆకులను ఏ విధంగా ఎరువుల లాగా మార్చుకోవాలి, దాని వలన భూమి ఏ విధంగా సారవంతంగా తయారవుతుంది అనే విషయాలను రైతులకు నేర్పించారు. అనంతరం రైతుల అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం జరిగినది. వారికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జి టి రమణయ్య డాక్టర్ సాయి డాక్టర్ ఏ. రంగసామి ఎల్ నందకుమార్, సుబ్రహ్మణ్యం, రవి గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు. వైరస్ సోకినటువంటి ఆవులకు 100 ప్యాకెట్ల ఫీర్టిమిన్ ప్లస్ మందులను అందజేశారు.

రోడ్డుకు కంకర వేశారు తారు వేయడం మరిచారు”

పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం కైగల్ నుండి రామసముద్రంపై ఎం కొత్తూరుకు గత ప్రభుత్వం కంకరతో రోడ్డు వేసిందని తారు రోడ్డు వేయడం మరిచిందని ఎన్నికల సమయంలో ఇప్పటి శాసనసభ్యులు ఎన్ అమర్నాథ్ రెడ్డి గారికి ప్రజలు విన్నవించుకోవడం జరిగినది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభించకపోవడంతో ఆ గ్రామాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే గారికి పలమనేరులోని వారి నివాస గృహంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి వారికి వెంటనే రోడ్డు వేయడానికి పూనుకుంటామని, గతంలో ఈ విషయం గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వెంటనే ఈ పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు అధికారులు కృషి చేయాలి

- ఎంపీపీ భాస్కర్ రెడ్డి

- 15 ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరిన ఎంపీపీ

విశాలాంధ్ర-బాలాయపల్లి: స్థానిక వెలుగు కార్యాలయం సమావేశ భవనంలో ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన బుదవారం మండల సాదారణ సర్వసభ్య సమావేం జరిగింది. ఈ సందర్భంగా ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అబివృద్ధి పనులను ఆయా శాఖల అధికారులు వివిరించారు. ఈ క్రమంలో రోడ్లు భవనాలు శాఖ అదికారి బాబు మాట్లాడుతూ వెంకటగిరి గూడూరు రోడ్డు విస్తరణ పనులు బిల్లులు రాకపోవడం వలన పనులు ముందుకు సాగడం లేదన్నారు. నిండలి, రామాపురం గ్రామాల కు వెళ్లే బ్రిడ్జి లు హైలెవల్ పెంచేందుకు ప్రతిపాదనలు పంపి ఉన్నామని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిదంగా గృహనిర్మాణ శాఖ ఎఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో మంజూరైన పక్కా గృహాలు 350 ఇళ్లు వివిద దశల్లో ఉన్నాయని ఎస్సీ యాభై వేలు, ఎస్టీ డెబ్బై అయిదు వేలు అదనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్తగా ఇళ్లు దరఖాస్తు చేసుకొనే వారు పొజిషన్ సర్టిఫికేట్ ముందుగా తీసుకుని ఉండాలన్నారు. ఆర్ డబ్లూఎస్ ఎఈ మాట్లాడుతూ కనుమరాయ కొండ లక్ష్మీనరసింహ స్వామి, సుబ్రమణ్యం గ్రామంలోని సుబ్రమణ్య స్వామి ఆలయాల వద్ద ఆరు లక్షల చొప్పున వ్యయం, తాగు నీటి సౌకర్యం, మరుగుదొడ్డు నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. వ్యవసాయ శాఖ అదికారి విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 900 ఎకరాల్లో వరి సాగు అవుతుందని గతంలో సచివాలయాల ద్వారా పంపిణీ ప ల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. యూరియా కావాల్సిన వారు సొసైటీల ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.వెలుగు ఏపీఎం కిరణ్ మాట్లాడుతూ ప్రతి స్వయం సహాయ సభ్యురాలి కి బయోమెట్రిక్ నమోదు చేసి రాబోయే రోజుల్లో ఏ పథకం అయినా నేరుగా సభ్యురాలి అకౌంట్‌లో పారదర్శకంగా జమ చేస్తామన్నారు. ఏ సభ్యురాలు అయినా వ్యాపారం విస్తరణ కు ముందుకు వస్తే బ్యాంకుల సహకారంతో 5లక్షల నుండి 10 లక్షలు వరకు ఋణం ఇప్పిస్తామన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ వెలుగు ఏపీఎం గతం లో ఇక్కడ సమర్థవంతంగా పనిచేసారని ఆయన ఇక్కడ బదిలీ అయినా తరువాత వెలుగు ఆఫీస్ లు ప్రతి రోజు గొడవ లతో ఆఫీస్ పరువు దిగజారిందన్నారు ఇకనైనా డిపార్ట్మెంట్ పరువు పోకుండా ఆఫీస్‌లో మంచి వాతావరణంలో పనిచేయాలన్నారు.జయంపు గ్రామంలో పిహెచ్సీ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని ఆరోగ్యశాఖ అదికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైద్యాదికారి ఉన్నతాదికారుల దృష్టికి తీసుకువెళ్లి ఉన్నామని ఆదేశాలు రాగానే ప్రారంబిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వినీల్ కుమార్, తహసీల్దార్ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీ లు బట్టేపాటి మురళి మోహన్ రెడ్డి, వానా పార్వతి లు, వివిద శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

ఇంటింటికీ చెత్త సేకరణపై అవగాహన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం చిగురువాడ గ్రామ పంచాయతీలో బుధవారం ఇంటింటికీ చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తు లకు చెత్తను సక్రమంగా వర్గీకరించడం, సేకరణ పద్ధతులపై వివరంగా అవగాహన కల్పించారు. గ్రామ పర్యావరణ పరిశుభ్రతను మెరుగు పరచేందుకు ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని అధికారులు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో డీఎల్పీఓ, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి లు పాల్గొన్నారు.

టిబి. ముక్త్ భారత్ అభియాన్‌ను విజయంతం చేద్దాం

అడిషనల్ డీఎంహెచ్ఓగా డా. శైలజ

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమమును విజయవంతం చేద్దామని ఆడిషనల్ డిఏంఎచ్ఓ డా.శైలజ అన్నారు. బుధవారం సాధారణ బదిలలో భాగముగా అన్న మయ్య జిల్లా నుంచి తిరుపతికి ఆడిషనల్ డిఏంఎచ్ఓగా బాధ్యతలు చేపట్టిన డా. శైలజ తిరుపతి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆమె జిల్లా క్షయ నివారణ ఉద్యోగులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో టిబి, లేప్రసి, ఎయిడ్స్ నివారణకు తన వంతు కృషి చేస్తానని, తిరుపతి జిల్లాను అన్ని ఇండికేటర్ లలో నిర్దేశించిన లక్ష్యాలను 100% సాధించడానికి కృషి చేయడం జరుగుతుందని, ఇందుకు పాత్రికేయుల సహకారం అందివ్వాలని కోరారు. టిబి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిబి ముక్త్ భారత్ అభియాన్ టిబి ఇంటెన్సిఫైడ్ కార్యక్రమం జూన్ నెల నుండి జిల్లాలో అన్ని ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఇందులో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతంలో టిబి. జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్ఐవి పాజిటివ్ వారిని, బిఎమ్ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారిలో రెండువారాల మించి దగ్గు ఉన్న, శ్వాస తీసుకోవడం కష్టంగా ఉన్న, రాత్రి జ్వరం, రాత్రి పూట చెమటలు, ఆకలి మందగించడం, ఛాతీ నొప్పి, మెడలో వాపు, గళ్లలో రక్తం పడడం వంటి లక్షణాలలో ఏ ఒక్క లక్షణం ఉన్నా వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. చికిత్స సమయంలో రోగి ఖాతాలో 1000/- జమ చేయడం జరుగు తుందన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగు తుందన్నారు. ఒకవేళ గళ్ళలో టిబి నిర్ధారణ కాకపోతే ఉచితంగా ఎక్స్ రే తీపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం తిరుపతి క్షయ నివారణ ఉద్యోగులు లోకేష్, మురళీ, మొహిద్దిన్, దేవరాజులు, సుకన్య, సౌజన్య, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో గూగుల్ వైస్ ఛైర్మన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో గూగుల్ సంస్థ వైస్ ఛైర్మన్, టీటీడీ ఏఐ కో-ఆర్డినేటరు తోట చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. మొదట వీరికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం వీరికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, రంగినేని చెంచయ్యనాయుడు, ముని రాజనాయుడు, కన్నలి ప్రతాప్ రెడ్డి, నెమల్లూరు బుజ్జి, కాసారం రమేష్, బాలాజీ రెడ్డి, ఆలయ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

రవాణా, ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

- అలిపిరి వద్ద వాహనదారులకు 80 వేలు జరిమానా

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం అలిపిరి టోల్గేట్ వద్ద ద్విచక్ర వాహనదారులపై వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. వాహనదారుల వ్యక్తిగత భద్రతా దృష్ట్యా ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని అధికారులు తెలిపారు. తిరుమలకు వెళ్లే వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వర్షంలో వాహనం జారే అయ్యే ప్రమాదం ఉందని అట్టి సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 85 మోటార్ వాహనాలపై హెల్మెట్ ధారణ చేయని కారణంగా వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగిందని, రహదారి భద్రతలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టడం జరిగిందని తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ తెలియజేశారు. హెల్మెట్ దారుణ బాధ్యతాయుతంగా ఉండాలని మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ తనిఖీల్లో అపరాధ రుసుము కింద 80 వేల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శ్రీనివాసరావు, అతికానాజ్, ఆంజనేయ వర్మ, తిరుమల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి ప్రసాద్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి శ్రీ ద్రౌపది దేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామివారి తిరణాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలో ఈనెల 27వ తేదీ నుంచి శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుల స్వామి వారి తిరణాళ్లు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మేళం రవి యాదవ్ పేర్కొన్నారు. బుధవారం అధ్యక్షులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 27వ తేదీన యాదవ కులస్తులచే పాండవ జననం జరుగుతుందన్నారు. 28వ తేదీ వడ్డీ కులస్తులు, 29న రజక కులస్తులు, మోపియ్యచేది విశ్వబ్రాహ్మణ కులస్తులు ఒకటవ తేదీన రెడ్డి కులస్తులు రెండవ తేదీన క్షత్రియ కులస్తులు మూడవ తేదీన కరుణిక కులస్తులు నాలుగో తరగతి తేదీన పల్లె రెడ్డి కులస్తులు, ఐదవ తేదీన తూర్పు వీధి వారు ఆరవ తేదీన బలిజ కులస్తులు, ఏడవ తేదీన వసంతోత్సవం ఏకాంతసేవ నిర్వహించి ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు శ్రీమతి రెడ్డమ్మ భాగవతారని చవటగుంట వారి బృందం మహాభారత హరికథ కార్యక్రమం జరుగుతుందన్నారు. రాత్రి 9:00 నుండి శ్రీ వెంకటేశ్వర కలనాటికి మండలి కే కిరణ్ కుమార్ వారి బృందం చే మహాభారత నాటక ప్రదర్శన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కే రవి రెడ్డి ప్రధాన కార్యదర్శి బి గౌతమ్ రాజు కోశాధికారి లక్ష్మీపతి ఉపకోశాధికారి ఆలయ పూజారి సుమన్ యాదవ్, పలువురు పాల్గొన్నారు.

ఏపిపిజిసెట్- 2025 పరీక్షల ఫలితాలు విడుదల

విశాలాంధ్ర -తిరుపతి : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయం ఎపిపిజిసెట్- 2025 నిర్వహించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తొలిసారిగా పిజిసెట్ నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి వారు అప్పగిస్తూ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లును కన్వీనర్‌గా నియమించారు. వారు పిజి సెట్ -2025 కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే పిజిసెట్ నిర్వహణ కోసం కసరత్తు ప్రారంభించారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి , ఎపిపిజిసెట్-2025 ఛైర్మన్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి అయిన ఆచార్య సి. హెచ్. అప్పారావు మార్గదర్శనంలో పిజిసెట్ పనులు వేగంగాసా గాయి. మార్చి నెల 31వ తేదిన రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పిజి కోర్సు చేరే అభ్యర్థులు ఆన్‌లైన్‌ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదలయ్యింది. ఏప్రెల్ 2 నుంచి మే 25 వరకు విద్యార్థులు పిజి చేరేందుకు ఆన్‌లైన్ ధరఖాస్తులు సమర్పించారు. ఈ సంవత్సరం 31సబ్జెక్టులకు పిజి ఎంట్రెన్స్ నిర్వహించారు. జూన్ నెల 9వ తేది నుంచి 12 వ తేదీ వరకు పిజిసెట్ పరీక్షలు రోజు 10 సెషన్స్ లో ప్రశాంతంగా జరిగాయి. జూన్ 13, 14 తేదీలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు. జూన్, 25 తేదీ గౌరవ మానవవ నరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు ట్విట్టర్ వేదికగా ఇప్పుడే ఏపిపిజిసెట్ - 2025 ఫలితాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేఖరుల సమావేశం విశ్వవిద్యాలయం అధికారులు ఏర్పాటు చేశారు. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, కన్వీనర్ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , డీన్లు తదితరులు హాజరై ఈ క్రింది అంశాలను వివరించారు. 1.పిజిసెట్-2025 జీవో నెం. 44 ప్రకారం నిర్వహించబడింది. ఈ సంవత్సరం పిజిసెట్‌లో కొన్ని సబ్జెక్టులను కలిపివేసి విద్యార్థులకు వెసులుబాటును కలిగిస్తూ ఇప్పుడు మొత్తం 31 సబ్జెక్టులకు పరీక్షలు జరిగాయి. 2.ఇవి పిజి కోర్సులలో చేరే విద్యార్థులకోసం జరిగిన ఎంట్రన్స్ పరీక్షలు. వారు డిగ్రీ స్థాయిలో తెలుగు ,ఇంగ్లీషు మాధ్యమాల్లో విద్యను అభ్యసించి ఉంటారు. అందువల్ల రెండు మాధ్యమాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రశ్నా పత్రాన్ని ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో ఇవ్వడం జరిగింది. ప్రశ్నాపత్రాలు ఏలాంటి దోషాలు లేకుండా, అసందిగ్ధత లేకుండా వున్నాయని విద్యార్థుల తెలియజేశారు. 3.పిజిసెట్-2025 కోసం మొత్తం 25,688 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. 21995 మంది హాజరయ్యారు. 4.ఆంధ్రప్రదేశ్‌లో 17 విశ్వవిద్యాలయాలలో నిర్వహించబడుతున్న 143 సబ్జెక్టులలో విద్యార్థులు చేరేందుకు జరిగిన ఎంట్రన్స్ పరీక్షలు, రాష్ట్రంలోని 13 జిల్లాలతోపాటు, హైదరాబాదు నగరంతో కలిపి, 25 పరీక్ష కేంద్రాల్లో 31 సెంటర్లలో జరిగాయి.

స్కూల్ పిల్లలను వారి గమ్యస్థానాలకు
సురక్షితంగా చేర్చే బాధ్యత డ్రైవర్లదే

- వాహనాల తనిఖీలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-సత్యవేడు: స్కూల్ పిల్లలను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చే బాధ్యత డ్రైవర్లదేనని పుత్తూరు మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. బుధవారం శ్రీసిటీలో పలు పాఠశాలలకు సంబంధించిన స్కూల్ బస్సులను,ఇతర వాహనాలను ఆయన తనిఖీ చేసి రికార్డులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా బస్సు డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చారు. స్కూల్ బస్సులను అతివేగంగా నడపరాదన్నారు. స్కూల్ బస్సుల నిర్వహణలో విద్యా సంస్థల యాజమన్యాలు,మరింత జాగ్రతగా వ్యవహరించాలని,డ్రైవర్ల పని తీరును రోజు వారిగా సమక్షించాలని ఆయన కోరారు. తరచూ స్కూల్ పిల్లల తల్లి తండ్రులతో సమావేశాలు నిర్వహించి బస్సుల కండీషన్ మెరుగు పరచాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ మోటారు వాహన రూల్స్ లోని 185 (జి) లో పొందు పరిచిన నిబంధలను ఖచ్చితంగా పాటించాలని విద్యా సంస్థయాజమాన్యాలను కోరారు. మద్యం సేవించి వాహనాలను నడిపినా, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసినా, డ్రైవింగ్ లైసెన్సులు సస్పెండ్ చేయపడతాయని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో విధ్యాసంస్థల యాజమాన్యాలు బాధ్యతగా డ్రైవర్లకు దిశా నిర్దేశం చేయాలని కోరారు. అంతకు మునుపు పలు వాహనాల సంబంధించిన రికార్డులను పరిశీలించి సక్రమంగా లేని వాటికి సుమారుగా రూ. 1,72910.00 జరిమాన విధించినట్టు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

జూన్ 30 నుండి జూలై 2వ తేదీ వరకు శ్రీవారి సాక్షాత్కార వైభవోత్సవములు

విశాలాంధ్ర - చంద్రగిరి : తిరుపతి సమీపంలోని శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 02వ తేదీ వరకు శ్రీవారి సాక్షాత్కార వైభవోత్సవములు జరుగనున్నాయి. ఈ సందర్భంగా జూన్ 26న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. జూలై 03న పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు. జూన్ 26న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించనున్నారు. ఉదయం 07 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపడుతారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేసి మధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా జూన్ 30వ తేదీన ఉదయం 11 - 12 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. సాయంత్రం 5 - 6 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహిస్తారు. రాత్రి 07 - 08 గం.ల వరకు పెద్దశేష వాహనంపై శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జూలై 01వ తేదీన ఉదయం 11 - 12 గం.ల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 - 6 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహిస్తారు. రాత్రి 07 - 08 గం.ల వరకు హనుమంత వాహనంపై శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారు విహరించనున్నారు. జూలై 02వ తేదీన స్నపన తిరుమంజనం, ఊంజల్ సేవ అనంతరం, సాయంత్రం 6.30 - 07.00 గం.ల మధ్య లక్ష్మీ హారాన్ని ఆలయ ప్రదక్షిణగా అలంకార మండపంలోకి తీసుకురానున్నారు. రాత్రి 07 - 08.30 గం.ల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో గరుడ వాహనంపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. జూలై 03న పార్వేట ఉత్సవంజూలై 03వ తేదీన ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం 07 - 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 - 02 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సాక్షాత్కార వైభవోత్సవం, పార్వేట ఉత్సవం సందర్భంగా జూన్ 26న, జూన్ 30 నుండి జూలై 03వ తేది వరకు నిత్య కళ్యాణోత్సవం రద్దు చేశారు. జూన్ 26 నుండి జూలై 03 వరకు తిరుప్పావడ సేవ, జూలై 02న అష్టోత్తర శతకలశాభిషేకం సేవలు రద్దు చేశారు. జూలై 01వ తేదీన స్వర్ణపుష్పార్చన రద్దు చేశారు.